**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి,** **విజయవాడ,**

గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 10 జూలై, 2022.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

అమరావతి.

**ప్రచురణార్థం:** రాజ్యసభ మాజీ సభ్యులు పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం, ఆఫీసు కార్యదర్శి**

**విషయం: వెంటనే స్థానిక సంస్థల నిధులను బదిలీ చేయాలని, సిఎఫ్ఎంఎస్ నుండి స్థానిక సంస్థలను మినహాయించాలని కోరుతూ...**

ఆర్యా!

(1) రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన నిధులు చెల్లించ కుండా తీవ్ర జాప్యం చేస్తున్నది. ప్రభుత్వం చట్ట విరుద్ధంగా వినియోగించు కుంటున్నది. గత మూడేళ్ల లో 14, 15వ ఆర్థిక సంఘాల నుండి గ్రామ పంచాయితీ లకు విడుదలైన రూ7659 కోట్లు ను దారి మళ్లించి ప్రభుత్వం వినియోగించుకుంది. పంచాయితీ సంస్థ ల అకౌంట్స్ లో జమైన రూ 1350 కోట్లను కూడా ప్రభుత్వం ఏకపక్షంగా విద్యుత్ బకాయిల పేర డిస్కాంల అకౌంట్స్ కి బదిలీ చేశారు.

(2) సీఎఫ్ఎంఎస్ (కాంప్రహెన్సివ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సిస్టమ్) స్థానిక సంస్థలకు చరాఘాతంగా మారింది. స్థానిక సంస్థల ఆర్థిక స్వేచ్ఛను, స్వతంత్రను హరించివేస్తున్నది. స్థానిక సంస్థల పన్ను, పన్నేతర ఆదాయాలైన ఆస్తి పన్ను, బిల్డింగ్ ప్లాన్ , ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ప్రొఫెషనల్ టాక్స్, స్టాంపు డ్యూటీ తదితర ఆదాయాలు నేరుగా సీఎఫ్ఎంఎస్ ఖాతాలోకి జమేసుకుంటూ తిరిగి ఆ సొమ్మును స్థానిక సంస్థల ఖాతాల్లోకి బదిలీ చేయడంలేదు. ఈ సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం అనైతికంగా వినియోగించుకుంటున్నది.యిది పూర్తిగా రాజ్యంగావిరుద్ధం. స్థానిక సంస్థల అధికారాలను, సార్వభౌమత్వాన్ని దెబ్బతీయటమే.

(3) రాష్ట్ర ప్రభుత్వం క్రమం తప్పకుండా తన పరిధిలో రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాల్సి ఉన్నా చేయడం లేదు. 4వ ఆర్థిక సంఘం కాల పరిమితి ముగిసిపోయినా సిఫార్సులు ఇప్పటివరకు ప్రభుత్వం ఆమోధించ లేదు. 5వ ఆర్థిక సంఘం కాలపరిమితి కూడా రెండేళ్లు దాటినా నేటికీ ఆర్థిక సంఘాన్ని నియమించ లేదు. దీనివల్ల గత ఏడేళ్లగా రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్ నుండి స్థానిక సంస్థలకు రావలసిన నిధులు బదిలీ కావడం లేదు. తలసరి గ్రాంట్‌లు ఇవ్వడం లేదు.

(4) రాష్ట్రంలో గ్రామ పంచాయితీలు, పురపాలక సంఘాలు ఎక్కువ భాగాం కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్ర ప్రభుత్వ నిధుల మీద ఆధారపడి పౌరసేవలను ప్రజలకు అందిస్తున్నాయి. పారిశుద్యం, డ్రైనేజి, మంచినీటి సరఫరా, రహదారుల నిర్వహణ వంటి వన్నీ కూడా కేంద్ర, రాష్ట్ర నిధుల పైనే అధారపడి ఉన్నాయి. ఈ నిధులు బదిలీచేయక పోగా, ఈ సంస్థల పన్ను పన్నేతర అదాయాలను కూడా రాష్ట్ర ప్రభుత్వంమే వినియోగించుకుంటున్నది. దీంతో స్థానికసంస్థల పరిపాలన పూర్తిగా స్థంబించిపోయింది. పారిశుద్యనిర్వహణ కూడా నిర్వీర్యమై పోయింది. పౌరసేవలన్నీ నీరుగారిపోతున్నాయి, స్థానిక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కానీసం పాడైన రోడ్ల మరమత్తులకు కూడా నిధులు లేని పరిస్థితి. పారిశుద్యంపై అత్యవసరంగా చేయాల్సిన ఖర్చులు కూడా చేయకపోవడంతో అనేక పట్టణాలు, నగరాల్లో డయేరియా,డెంగ్యు వంటి ప్రమాధకర జబ్బులకు ప్రజలు గురౌతున్నారు.

(5) స్మార్ట్‌సిటి ప్రాజెక్టుల నిధులు సుమారు 600కోట్ల పైన రాష్ట్రప్రభుత్వం బకాయి ఉంది. పలితంగా విశాఖ, కాకినాడ,తిరుపతి, అమరావతి నగరాల్లో స్మార్ట్ సిటీ క్రింద చేపట్టిన ప్రాజెక్టులు కొన్ని అర్ధంతరంగా అగిపోయాయి. ఎస్‌సి ఎస్‌టి సబ్ ప్లాన్ క్రింద స్థానిక సంస్థలకు మంజూరుచేసిన నిధుల్లోకూడా ప్రభుత్వం కోతపెట్టింది. విశాఖ, విజయవాడ నగరాల్లో సబ్ ప్లాన్ క్రింద చేపట్టిన సుమారు 140కోట్ల విలువగల పనులకు ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. ఆ భారాన్ని ఈ సంస్థలే భరించాలని జివో జారీ చేసింది. విజయవాడ నగరానికి మూఖ్యమంత్రి అభివృద్ధి నిధుల క్రింద మంజూరు చేసిన 140కోట్లుకూడా నేటికి అతీగతీ లేదు.

(6) 73,74 రాజ్యాంగ సవరణ ద్వారా దఖలు పడిన పంచాయితీలకు 29, పట్టణ సంస్థలకు 18 అధికారాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం నేటికీ పూర్తిగా బదిలీ చేయలేదు. వున్న అధికారాలను కూడా స్వేచ్ఛగా వినియోగించు కోనీయడం లేదు. పలితంగా స్థానిక సంస్థలు నిర్వీర్యంమైపోయాయి.

ఇప్పటికైనా ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసే చర్యలు ఉపసంహరించాలి. వెంటనే నిధులు, గ్రాంటులు, ప్రత్యేక నిధులు, తలసరి గ్రాంట్లు విడుదల చేయాలి. సిఎఫ్ఎంఎస్ నుండి స్థానిక సంస్థలను మినహాయించాలని కొరుచున్నాను.

**(పెనుమల్లి మధు)**
రాజ్యసభ మాజీ సభ్యులు